నాయుడుపేటలో గంజాయి పట్టివేత

- సెబ్ పోలీసుల అదుపులో అంతర్రాష్ట్ర ముఠా

-గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు పటిష్ట చర్యలు

- తిరుపతి జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ రాజేంద్ర

నాయుడుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త గంజాయి అక్రమ రవాణాను సమూలంగా నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని తిరుపతి జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ రాజేంద్ర స్పష్టం చేశారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని సెబ్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో నాయుడుపేట రైల్వేస్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా సంచరిస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన విజయకుమార్, మధు, శ్రీనివాసన్, చిన్నస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన రంగాల కలిరెడ్డిలను అదుపులోకి తీసుకొని పరిశీలించినట్లు తెలిపారు. వీరు అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. వీరి వద్ద నుంచి సుమారు మూడు లక్షల రూపాయల విలువైన 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై పలు రాష్ట్రాలలో గంజాయి కేసులు ఉన్నట్లు తేలిందని తెలిపారు. అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్న నాయుడుపేట సెబ్ సీఐ ఆర్‌యువి ప్రసాద్‌తో పాటు సిబ్బందిని అభినందించారు.

గుబ్బా కోల్డ్ స్టోరేజ్ సహకారం అభినందనీయం

డిఎఫ్ఓ మాదవిలత

చంద్రగిరి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

పచ్చదనంతో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమానికి గుబ్బా కోల్డ్ స్టోరేజ్ వారి సహకారం అభినందనీయమని డిఎఫ్ఓ మాదవిలత అన్నారు. మండల పరిధిలోని మామండూరు వద్ద అటవీ ప్రాంతంలో శనివారం డ్రోన్ సాయంతో లక్ష విత్తనాలను వెదజల్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో చెట్లను వృద్ధి చేసేందుకు ఉద్దేశించిన ఫైలెట్ ప్రాజెక్టు క్రింద మామండూరు, పనపాకం ప్రాంతాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా డ్రోన్‌ను ఉపయోగించి సాధ్యపడని ప్రదేశాలలో సైతం విత్తనాలను వెదజల్లుతున్నట్లు తెలిపారు. అటవీ ప్రాంత అభివృద్ధికి గుబ్బా కోల్డ్ స్టోరేజీ వారు సహకారంతో తాము చేపట్టిన ప్రయత్నంలో సత్ఫలితాలు పొందగలమని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా జెండా మహోత్సవం

గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త గూడూరు పట్టణంలో ప్రతి ఏటా నవరాత్రులు ముందు వైభవంగా జెండా పండుగ నిర్వహిస్తారు. శనివారం గూడూరు పట్టణంలో మహాలయ అమావాస్య సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి జెండా ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు వారి వారి విధుల్లో మంగళ వాయిద్యాలు తెనాలి బ్యాండ్‌తో ఊరేగించారు. ప్రత్యేకంగా తూర్పు వీధి, కర్నాల వీధి, కోనేటి మిట్ట, గమళ్లపాలెం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆర్చిలు, విద్యుత్ దీపాలంకరణలు మిరుమిట్లు గొలిపాయి. ప్రశాంతంగా జెండా పండుగ జరిగింది. బేతల వేషాలు, అమ్మవారి వేషాలు, బ్యాండు మేళాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు విచ్చేశారు. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

భక్తులతో సంయమనంతో మెలగాలి

చిన్నపిల్లలు,వృద్ధులకు జియోట్యాగింగ్ : ఎస్పి

తిరుమల,అక్టోబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమలలో జరిగే వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులపట్ల పోలీసు అధికారులు, సిబ్బంది సంయమనంతో, సత్ప్రవర్తనతో సేవలందించాలని తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి సూచించారు. తిరుమలలో ఆలయం పరిసరాలతో బాటు మాధవీధులు, గ్యాలరీలు, ఇతరప్రాంతాల్లో బందోబస్తు విధుల్లో ఉండే పోలీసులు సమయస్ఫూర్తితో, స్నేహపూర్వకంగా మెలగాలని హితవు చేశారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది భక్తుల్లో భగవంతుని చూడాలన్నారు. తొమ్మిదిరోజులపాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తిచేయడంలో, భక్తులకు సేవలందించడంలో అనుసరించాల్సిన విధానంపై శనివారం తిరుమలలో సమీక్షించారు. పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి ,పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా అదనపు ఎస్పిలు వెంకట్రావు, విమలకుమారి, మునిరామాయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, డిఎస్పిలు గిరిధర్, తిరుమల సిఐ జగన్మోహన్‌రెడ్డి ,పలుప్రాంతాలనుండి వచ్చిన డిఎస్పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

కన్నులపండువగా అమావాస్య ఉత్సవం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పూజలు ఉత్సవాల్లో ఓ ప్రత్యేకత ఉం టుంది. ఈ నేపథ్యంలో అమా వాస్య సందర్భంగా గ్రామో త్సవం, పౌర్ణమి సందర్భంగా ఊంజల్‌సేవలను నిర్వహించటం అనవాయితి.ఈ నేపథ్యంలో శనివారం మహాళయ అమవాస్య సందర్భంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవంను నిర్వహించారు.స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో ముస్తాబు చేసి బోయిలుమోసుకుంటూ గ్రామోత్సవంను నాలుగు మాడావీధుల్లో నిర్వహించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

నందనందనుడి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఆరంభం

ఏర్పాట్లు పర్యవేక్షించిన విశ్వక్సేనుడు -నేటిరాత్రి పెద్దశేషవాహనం

తిరుమల,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:

నందనందనుడు....నల్లనయ్య నవరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ ఘట్టంతో మొదలయ్యాయి. స్వామివారి సర్వసైనాధ్యక్షుడు విశ్వక్సేనులవారు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ సకల దేవతలను ఆహ్వానిస్తూ వసంత మండపంకు చేరుకున్నారు. అక్కడ రాత్రి 7గంటల నుండి 9గంటలవరకు ఆలయానికి నైరుతిమూలన వున్న వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సంగ్రహణం,ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్రమండపంలోని యాగశాలలో పుట్టమన్ను సేకరించి నవధాన్యాలను నాటారు. అనంతరం ఆలయ మాధవీధుల్లో ఊరేగుతూ ఆలయంలోనికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

తొలివాహనం పెద్దశేషవాహనం

తొమ్మిదిరోజులపాటు ఏడుకొండల్లో కన్నుల పండువగా జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి 7గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహనసేవ జరుగుతుంది. ఏడుతలల శేషునిపై దేవదేవుడు ఆలయ మాధవీధుల్లో ఊరేగనున్నారు.

ఆకట్టుకుంటున్న అద్భుత కళాకృతులు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

కలియుగవైకుంఠవాసుడు...ఆపదమొక్కులవాడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండపై నవరాత్రి బ్రహ్మోత్సవ సంరంభం ఆరంభమైంది. ఇందుకు తొలిఘట్టంగా శనివారం రాత్రి అంకురార్పణ చేపట్టడంతో తొమ్మిదిరోజులు జరగనున్న వాహనసేవలకు నేటి రాత్రి శ్రీకారం పడుతుంది. ఆలయం పైభాగాన, పరిసరాల్లో,కల్యాణవేదిక ఉద్యానవనం ప్రాంతాల్లో పలు రకాల కళాకృతులు, పుష్పాలంకరణలు, శ్రీకృష్ణుని విశ్వరూప సైకతశిల్పం తదితరాలు అద్భుతంగా నిలుస్తున్నాయి. దేశంనలుమూలల నుంచి వచ్చిన కళాకారులు తమకు తోచిన విధంగా ఫల,పుష్ప, సైకతంతో కళాకృతులు తీర్చిదిద్దారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులవుతున్నారు. భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ ఈ కళారూపాలు అద్భుతంగా వున్నాయి.

పక్కా ప్రణాళికతోనే భానుప్రకాశ్‌పై హత్యాయత్నం

టిడిపి నాయకుల ఆరోపణ

పుత్తూరు, అక్టోబరు 14 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్‌పై పక్కా ప్లాన్‌తోనే దాడి చేశారని టిడిపి నగరి పట్టణ అధ్యక్షుడు రమేష్ ఆరోపించారు. దాడి సమయంలో వైసిపి వర్గీయుల వద్ద మారణాయుధాలు వున్నాయని తెలిపారు. మంత్రి రోజాకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ రాదని, టిడిపి నాయకులపై దాడులు చేయిస్తే వారు భయపడిపోయి ఇంట్లో కూర్చుంటే ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి గెలవాలనే కుట్రతోనే ఇలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. శనివారం పట్టణంలో నియోజకవర్గంలోని అయిదు మండలాలు, రెండు మునిసిపాలిటీల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ రాజకీయాల్లో గతంలో ఏ రాజకీయ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడలేదన్నారు. నగరిలో తాము శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ చేయడానికి పోలీసులు అనుమతి ఇవ్వలేదని, ప్రస్తుతం వైసిపి నాయకులకు మాత్రం ర్యాలీ చేయడానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. పుత్తూరు పట్టణాధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షమే లేకుండా పాలన చేయాలని భావించడం బాధాకరమన్నారు. విజయపురం అధ్యక్షుడు రమేష్‌రాజు మాట్లాడుతూ నగరి ఇన్‌ఛార్జ్ భానుప్రకాశ్‌పై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. వడమాలపేట అధ్యక్షుడు జానా వెంకటయ్య మాట్లాడుతూ తమపై దాడికి దిగారని నగరి పోలీసులకు ఫిర్యాదు చేస్తే తిరిగి తమపై కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుత ర్యాలీలు చేస్తున్నా బైండోవర్ కేసులు పెడుతున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు ఎన్.ఎన్.ధనపాల్,వేపగుంటబాలాజీ,వేంకటేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.

తండ్రి మరణానికి కారణమైన చరిత్ర నీది

న కష్టపడి ఎదిగిన నిప్పులాంటి చరిత్ర రోజమ్మది

న టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్‌పై మండి పడ్డ వైసీపీ నాయకులు

నగరి, అక్టోబరు 14 ప్రభాతవార్త:

తండ్రి మరణానికి కారణమైన చరిత్ర నీది, కన్న తల్లి ధ్వేషించుకున్న కొడుకు నువ్వు అంటూ టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్‌పై వైసీపీ నాయకులు నిప్పులు చెరిగారు. తనపై వైసీపీనాయకులు దాడి చేశారంటూ భానుప్రకాష్ ధర్నాలు, ర్యాలీ చేసి వైసీపీ నాయకుల దుకాణాలపై దాడి చేయించడం, మంత్రి రోజానుద్దేశించి అసభ్యకరంగా మాట్లాడంపై ఆగ్రహావేశాలకు లోనయ్యారు. శనివారం ఆపండి మీ దొంగ నాటకం అంటూ మున్సిపల్ పరిధిలో కేవీపీఆర్ పేట నుంచి ఓం శక్తి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అధ్యంతం మంత్రి రోజాకు జేజేలు పలుకుతూ భానుప్రకాష్‌ను దుయ్యబట్టారు. ర్యాలీ ముగింపులో మంత్రిసోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. జగనన్న సురక్షనిర్వహణ కోసం ఆస్పత్రి వద్ద ఉన్న వైసీపీ నాయకులను దూరంగా చూస్తేనే భయపడి వాహనాన్ని వెనక్కు తిప్పుకుని లారీని ఢీకొని పరుగులు తీసిన భానుప్రకాష్ , నలుగురు పచ్చతమ్ముళ్లు పక్కన రావడంతో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ దిగజారుడు రాజకీయాలకు తెర తీశారన్నారు. నీ భాగోతమంగా మాకు తెలుసున్నారు. మా తల్లి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అని, తండ్రి ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అని సౌకర్యవంతంగానే పెరిగామన్నారు. దర్శకులు, మా నాన్నకు స్నేహితులైన శివప్రసాద్ ప్రోద్బలంతోనే సినిమాలకు రావడం జరిగిందన్నారు. సినిమాల్లో ఎదగడంలోను ఆ రోజుల్లోనే నాలుగు కోట్లు పెట్టి సినిమా తీశామన్నారు. ఆ చిత్రం నష్టాలు మిగిల్చిన సమయంలో ఆర్.కె.సెల్వమని వివాహ విషయంగా సంప్రదించారన్నారు. ఫెయిల్యూర్ అయిన సమయంలో వివాహం వద్దని పదేళ్ళపాటు సినీ రంగంలో కష్టపడి విజయాలు సాధించిన పిదప వివాహం చేసుకోవడం జరిగిందన్నారు. సినిమాల్లోను, రాజకీయాల్లోను ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని స్వశక్తితో, పట్టుదలతో కష్టపడి ఎదిగిన రోజమ్మ నిప్పులాంటి చరిత్ర అన్నారు. మహిళలు నమ్మకంతోను, ధైర్యంతోను ముందుకు వెళ్లితే సాధించ గలుగుతారని మహిళా లోకానికి చాటి చెప్పే చరిత్ర అన్నారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి, నగరి, పుత్తూరు, నింద్ర ఎంపీపీలు భార్గవి, మునివేలు, దీప మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మాహిన్, వైస్ చైర్మన్‌లు, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మహాళయ అమావాస్యకు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

- కరెంటు లేక కట కట

-మరమ్మతుల పేరుతో విద్యుత్ శాఖ

- పనిచేయని దేవస్థానం జనరేటర్

-భక్తుల ఇబ్బందులు

సెల్‌ఫోన్‌లైటింగ్‌లో పూజలు నిర్వహించుకకుంటున్న దృశ్యం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం వారాంతపు రద్దీతొ పాటు మహాళయ అమావాస్య సందర్భంగా రద్దీ విపరీతంగా పెరిగింది. ఎటు చూసినా భక్త జనమే అన్నట్లుమారింది.శాఖల మధ్య సమన్వయ లోపంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఓ వైపు ఎండలు దడపుట్టిస్తుండగా విద్యుత్‌శాఖ మరమ్మత్తుల పేరుతో విద్యుశ్శాఖ శనివారం ఉదయం 8గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు దేవస్థానం జనరేటర్ పని చేయక పోవటంతో ఆగమ్యగోచరంగా మారింది. దాంతో రాహుకాల సమయంలో మండపాల్లో విద్యుత్ సరఫరా లేకపోవటంతో భక్తులు అసహనం వ్యక్తం చేసారు. ఓ దశలో గొడవకు దిగారు.ఒక దశలో సెల్‌ఫోన్ లైట్ల వెలుగుల్లో పూజలు జరిపించుకున్న దృశ్యాలు చోటు చేసుకున్నాయి. జనరేటర్ బాగు చేసి విద్యుత్‌ను సరఫరా చేసారు.అప్పటికి రాహుకాలం పూర్తి కావటంతో భక్తులు అసంతృప్తి చెందారు. సన్నిధివీధి అంతా జన మయంగామారింది.మహాళయ అమావాస్య సందర్భంగా తర్పణాలు వదలటానికి కదలి రావటంతో రద్దీ చోటు చేసుకుంది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. అయితే భక్తుల కోసం నిర్మించిన జ్ఞాన ప్రసూంబ సదన్‌లోని 27 గదులను ప్రోటోకాల్‌పేరుతో కొన్ని అధికారుల పేర్లతో కొన్ని పంచుకోవటంతో వచ్చిన సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఆదివారం అధికారికంగా దేవస్థానం జారి చేసినసమాచారం మేరకు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 4వేలు దాటాయి.. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది.అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది. కానీ ఆలయానికి సమీపంలో జ్ఞాన ప్రసూనాంబ సదన్ పేరుతో 27 గదులు నిర్మించారు.అన్ని కారుచౌకగా ఇచ్చే ఏసిలు. అయితే గత కొంత కాలంగా ఈ గదులు కొన్ని ఆలయాధికారులు పంచుకోగా మరి కొన్ని చైర్మెన్ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి కేటాయిస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు అధికారుల, ప్రోటోకాల్ వివిధ శాఖల ప్రోటోకాల్ ముసుగులో గదులు కేటాయించుకున్నట్లు తెలిసింది.దాంతో వచ్చే భక్తులు,విఐపిల పరిస్తితి ఆగమ్యగోచరంగా మారింది.రోజుకొక నిబంధనలతో గందరగోళంగా మారుతుంది.

భక్తుల వివరాలు:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 1128 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 2124 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 3193 మంది, రూ.750టిక్కెట్లతో 1532, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 473 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 380 మంది, రూ.5వేల టిక్కెట్లు 89 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 97 శనీశ్వరాభిషేకాలు,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 63 శనీశ్వరాభిషేకాలు 100 జరిగినట్లు సమాచారం అందించారు.

ఏనుగుల దాడిలో రైతు మృతి

- కుప్పం సరిహద్దులో దుర్ఘటన !!

కుప్పం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

వ్యవసాయ పొలాల వద్ద పంటకు కాపలాగా ఉన్న ఓ రైతును ఏనుగుల గుంపు హతమార్చిన సంఘటన శనివారం వేకువజామున చోటు చేసుకుంది. ఈ సంఘటన కుప్పం సరిహద్దు తమిళనాడులోని కాళికోయిల్ వద్దగల నల్లమాను సందులో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. నల్లమానుసందుకు చెందిన లక్ష్మణన్ (60)తన భార్యతో కలసి తమకు చెందిన వరి పొలాల వద్ద రాత్రిపూట కాపలాకు వెళ్లారు. అయితే హఠాత్తుగా వచ్చిన ఏనుగులు లక్ష్మణన్, అతని భార్యపై దాడికి దిగాయి. ఈ సంఘటనలో లక్ష్మణన్ అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య గాయాలపాలైంది. అలాగే వ్యవసాయ పైపులైన్లను సైతం ఏనుగులు ధ్వంసం చేశాయి. తమిళనాడు అటవీ అధికారులు, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా కాళికోయిల్ ప్రాంతం కుప్పం సరిహద్దుల్లో ఉన్న నేపథ్యంలో కుప్పం అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. రాత్రిపూట అటవీ సమీప గ్రామాల ప్రజలు, రైతులు ఎవరూ బయటకు రావద్దని అప్రమత్తం చేశారు. ఏనుగుల జాడపై నిఘా ఉంచామని ఒకవేళ ఏనుగులు గ్రామాల్లో వస్తే వాటిని కవ్వించే చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

నేడు గణపతిహోమం

గుడిపాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని వసంతాపురం టిటిడి కళ్యాణమండపంలో ఆదివారం గణపతిహోమం, కళ్యాణోత్సవంను వైభవంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ ఎంఎస్ రజనీకాంత్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారి ధర్మ ప్రచార రథం ఆదివారం మధ్యాహ్నం వసంతాపురం గ్రామంకు చేరుకొనే సందర్భంగా టిటిడి కళ్యాణ మండపంలో గణపతిహోమం, కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

రేపటి నుండి డిసిసిబిలో కొత్తగా ధరణి డిపాజిట్ పథకం

– డిసిసిబి చైర్‌పర్సన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి

చిత్తూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో సోమవారం నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు నూతనంగా ధరణి డిపాజిట్ పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు డిసిసిబి చైర్‌పర్సన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన డిసిసిబి పాలకవర్గ సమావేశంలో డిపాజిట్ల సేకరణోత్సవం జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని తీర్మానించి ధరణి డిపాజిట్ పథకానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు. ఈ పథకంలో 450 రోజులకు అత్యధిక వడ్డీ 8 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.5 శాతం వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ పథకం కాల వ్యవధి సోమవారం నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు వుంటుందన్నారు. ఈ పథకంలో డిపాజిట్లు చేయదలచిన వారు సమీపంలోని డిసిసిబి బ్రాంచ్ మేనేజర్లను కలవాలన్నారు. ఈ పథకం కింద డిపాజిట్ చేసిన వారికి ఇన్సురెన్స్ సౌకర్యం వుంటుందని ఆమె పేర్కొన్నారు.

డిసిసి అధ్యక్షుడిగా పి.భాస్కర్ నియామకంపై హర్షం

పాలసముద్రం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన వెదురుకుప్పం మండలంకు చెందిన పోటుగారి భాస్కర్, పిసిసి ఉపాధ్యక్షుడిగా నియమితులైన పలమనేరుకు చెందిన పార్థసారధిరెడ్డి, చిత్తూరు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన చిత్తూరు నగరానికి చెందిన టిక్కి రాయల్ నియమాకాలపై పాలసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.పుష్కరాజ్ హర్షం వెలిబుచ్చారు. జిల్లాలో వీరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం కావాలని, ప్రతి నాయకుడు, కార్యకర్తలు వీరితో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.పుష్కరాజ్ పిలుపునిచ్చారు. నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన పోటుగారి భాస్కర్, పిసిసి ఉపాధ్యక్షులు పార్థసారధిరెడ్డి, చిత్తూరు నగర పార్టీ అధ్యక్షులు టిక్కి రాయల్‌ల నియామకంపై నియోజకవర్గ పార్టీ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు డి.కన్నన్, నాయకులు మణి, కృష్ణ, బండ్ల సుబ్బరాయలు, గోవర్ధన్‌రెడ్డి, కార్వేటినగర మండల పార్టీ నాయకులు గౌతమ్, ప్రిన్స్‌లు, వెదురుకుప్పం మండల పార్టీ నాయకులు జయచంద్రలు హర్షం తెలిపారు.

చంద్రబాబుకు ఆరోగ్య పరీక్షలు

చిత్తూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆయన ఆరోగ్యంను సంరక్షించడానికి చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మైనార్టీ నాయకులు నౌషాద్, సయ్యద్, ఫిరోజ్, నవాజ్‌భాష, అన్సర్‌లు శనివారం మాట్లాడుతూ రాజకీయ కక్షతో రాష్ట్రానికి 14 సంవత్సరాల పాటు సిఎంగా పని చేసిన చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. జైలులో వున్న చంద్రబాబునాయుడుకు స్కిల్ ఎలర్జీ అని వైద్యులు, డిహైడ్రేషన్ అని జైలు అధికారులు పొంతన లేని మాటలు చెప్తున్నారన్నారు. జైలులో వున్న చంద్రబాబునాయుడుకు సత్వరం ఇంటి భోజనంతో పాటు ఆరోగ్య రీత్యా స్నానానికి వేడి నీళ్ళను అనుమతించాలని డిమాండ్ చేశారు. అలాగే స్నేహా బ్లాక్‌లో వుస్తున్న నీటిని ల్యాబ్‌కు పంపి పరీక్షించాలన్నారు. స్నేహా బ్లాక్‌లోకి వచ్చే నీటిలో విషం కలుపుతున్నారని రాష్ట్ర ప్రజలు అనుమానిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి మైనార్టీ నాయకులు అన్సర్, జిలానీ, గౌస్‌భాష, మహబూబ్‌భాషా, సర్దార్, గౌస్ బకష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పంటా శ్రీనివాసులు రెడ్డి

గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గూడూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంటా శ్రీనివాసులు రెడ్డిని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కేసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పంటా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తా అన్నారు. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేస్తామన్నారు. పార్టీలో సముచిత స్థానం కల్పించిన మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డికి హృదయపూర్వకధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. అనంతరం గూడూరు నియోజకవర్గానికి చెందిన నాయకులు శాలువా కప్పి, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూల చంద్రశేఖర్, నెహెమ్మా, పార్వతమ్మ,తాజుద్దీన్ నాగభూషణం, శంకరయ్య, మూర్తి, వేమయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

రాజనాలబండపై విశేషపూజలు

చౌడేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

రాజనాలబండపై వున్న అభయాంజనేస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు జరిగాయి. అనుమానితులు కొందరు సత్యప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకొని వెళ్ళారు. చౌడేపల్లిలోని కమలాంజనేయస్వామి ఆలయంలోనూ ప్రధానార్చకుడు వశిష్ట ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేటి నుంచి బోయకొండపై దసరా మహోత్సవాలు

చౌడేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండపై అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఇఓ చంద్రమౌళి తెలిపారు. ఈనెల 15న బాలత్రిపుర సుందరీదేవీ, 16న పార్వతీదేవీ, 17న మహాలక్ష్మి, 18న ధనలక్ష్మీదేవీ, 19న శాఖాంబరీదేవీ, 20న సరస్వతీదేవీ, 21న దుర్గాదేవీ, 22న మహిషాసురమర్ధినిదేవీ, 23న రాజరాజేశ్వరీ అలంకరణలతో అమ్మవారు దర్శనమిస్తారన్నారు. దసరా మహోత్సవాలకు బోయకొండ సర్వాంగసుందరంగా తీర్చిదిద్దామనీ, విశేష సంఖ్యలో తరలివచ్చే యాత్రీకులకు సకల వసతులు సమకూర్చామన్నారు.

లయన్స్‌క్లబ్‌చే ఉచిత కంటి వైద్య శిబిరం

కుప్పంరూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

కుప్పం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో శనివారం స్థానిక పిఇఎస్ అర్బన్ ఆస్పత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 120మంది కంటి జబ్బులతో బాధపడే వారు శిబిరంకు హాజరు కాగా వారిలో 35మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ జోనల్ అధ్యక్షుడు డా॥ మహేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సతే ్యంద్రశేఖర్, కోశాధికారి పిజి సెల్వం, సోము, శివ, లెనిన్, డా॥ కృష్ణమూర్తి, హరీష్, గిరిధర్, కెఇసి గంగాధర్, విద్యార్థులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం కోసం ఆలయాల్లో పూజలు

శాంతిపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వివిధ ఆలయాల్లో దేశం నేతలు ప్రత్యేక పూజలు చేశారు. కెనమాకుల పల్లి లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో 101టెంకాయలు పగలగొట్టారు. రాళ్లబూదుగూరు కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, మణి, నాగరాజు, రమేష్, శివ, ఫల్గుణ, రాధాకృష్ణ, కోదండప్ప, ఆనందనాయుడు, మురళి, రాము, శేఖర్, బసవరాజు పాల్గొన్నారు.

బాబు ఆరోగ్యం కోసం కర్ణాటకకు తీర్థయాత్ర

వి.కోట, అక్టోబర్ 14ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యం కుదుటపడాలని కోరుతూ మండల టిడిపి శ్రేణులు కర్ణాటకలోని గుట్టపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కొండకు తీర్థయాత్ర చేపట్టాయరు. ద్విచక్రవాహనాల్లో ర్యాలీగా బయలుదేరారు. కార్యక్రమాల్లో నేతలు రంగనాథ్, ధీరజ్, సోమశే ఖర్, రాంబాబు, విశ్వనాథ,రామూర్తి,నారాయణరాజు, మునిరత్నం పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

రాష్ట్రంలో ఉన్నది ప్రజాస్వామ్యమా.. రాజరికమా

మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందా లేక రాజరిక వ్యవస్థ ఉందా అని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ప్రశ్నించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సిఎం చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసి 37రోజులు అవుతున్నాయని ఆయనకు ఆరోగ్యం సరిగ్గా లేదని చెబుతుంటే ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న డిఐజి వ్యంగ్యంగా మాట్లాడడం తగదన్యానరు. చంద్రబాబునాయుడు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారన్నారు. వైకాపా నేతలు గాలిభానుప్రకాష్ వాహనాలు ధ్వంసం చేయడం దారుణమన్నారు. జనసేన నేతలు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సమావేశం పెడితే పోలీసులు అక్కడికెళ్లి బెదిరించడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం ఉందా జగన్ రాజ్యా ంగం ఉందా అని ప్రశ్నించారు. పోలీసులు దేశం శ్రేణులపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. కుప్పంలో కోట్ల విలువ చేసే గ్రానైట్‌ను దోస్తోంది ఎవరని ప్రశ్నించారు. కార్యక్రమంలో నేతలు ఉయ్యాలజయరాంరెడ్డి, మణి, నాగరాజు, చంద్ర పాల్గొన్నారు.

శ్రీగుర్రప్ప, వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ పూజలు

తవణంపల్లె, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని జొన్నగురకల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగుర్రప్ప, వెంకటేశ్వర ఆలయంలో శనివారం ప్రథమ వార్షికోత్సవ పూజలు శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు ఎ.కేశవులు ఆధ్వర్యంలో గుర్రప్ప, వెంకటేశ్వర ఆలయంను గత ఏడాది నిర్మించి కుంభాభిషేకం నిర్వహించారు. ఈమేరకు ఏడాది పూర్తికావడంతో వార్షికోత్సవ పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేదపండితులు, రుత్వికులు విశ్వక్సేనారాధన, గణపతిపూజ, పుణ్యాహవాచనం, కలశ ప్రతిష్ట, అగ్నిప్రతిష్ట, ప్రత్యేక హోమాలు, పూర్ణాహుతి, నివేదన వంటి పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం స్వామివారిని అలంకరించి పూజలు నిర్వహించిన గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఈకార్యక్రమంలో జొన్నగురకల పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీముక్కొండ ఆలయంలో ఘనంగా పెరటాసి నెల పూజలు

తవణంపల్లె, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని వెంగంపల్లె గ్రామసమీపంలోని శ్రీముక్కొండపై వెలసిన శ్రీవేంకటేశ్వర దేవస్థానం (శ్రీవారి పాదం) లో పెరటాసి నెల ఐదవ శనివారం సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. వెంగంపల్లె గ్రామ సమీపంలో ఎత్తైన కొండపై వెలసిన శ్రీవారిపాదం ఆలయంలో ప్రతిఏటా ఐదవ శనివారం వెంగంపల్లె గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ.ఈమేరకు అర్చకులచే ఆలయంలో స్వామివారికి ఉదయం నుండి రాత్రి వరకు అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే రాత్రి గ్రామంలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు, బాణా సంచా పేలుళ్ళ నడుమ శ్రీసీతారాముల వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఐదవ శనివారం సందర్భంగా గ్రామస్థులచే ఆలయంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈఉత్సవాల్లో వెంగంపల్లె పరిసర గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అరగొండలో దోమల నివారణ చర్యలు

తవణంపల్లె, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

జ్వరాల నివారణకు మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అరగొండ పరిధిలోని పైమాఘం గ్రామంలో శనివారం జ్వరాల నివారణ చర్యలు చేపట్టారు. జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆదేశాల మేరకు సబ్ యూనిట్ ఆఫీసర్ పీరూసాహెబ్ ఆధ్వర్యంలో పైమాఘం దళితవాడలో లార్వా నివారణ చర్యలు చేపట్టారు. ఈమేరకు మండల వైద్యాధికారి డాక్టర్ మోహన్‌వేలు పర్యవేక్షణలో ఇంటింట లార్వా నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది సైపోత్రిన్ ద్రావణాన్ని పిచికారి చేశారు. అలాగే జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ టి.మల్లుదొరై ప్రశాంత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు చైతన్యకుమార్, మహేష్, సూపర్‌వైజర్ రాజశేఖర్, ఆరోగ్య కార్యకర్తలు సుబ్రమణ్యంరెడ్డి, మనోహర్, భార్గవి, రోజా ఎంఎల్‌హెచ్‌పీ హైమావతి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

చేతికి సంకెళ్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - వేనాటి

దొరవారిసత్రం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా చేతికి సంకెళ్లు అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆ పార్టీ తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 7 గంటలకు సూళ్లూరుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించే చేతికి సంకెళ్లు అనే కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని కోరారు. రోజురోజుకి వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలు పెరిగిపోతున్నాయని, వారికి ఎన్నికల భయం పట్టుకోవడంతో ఉద్దేశపూర్వకంగా టీడీపీ నాయకులపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. వీటన్నింటికీ 2024 ఎన్నికలే సమాధానం చెబుతాయన్నారు.

ఘనంగా వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు

దొరవారిసత్రం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలోని తనయాలి, బూదూరు, శ్రీధనమల్లి, ఉచ్చూరు, తొగరాముడి, పూలతోట, వెదురుపట్టు తదితర గ్రామాల్లో శ్రీవెంకటేశ్వరస్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తిరవణి నెల ప్రారంభం కావడంతో శ్రీ వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు ఐదు వారాల పాటు ప్రతి గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయాల వద్ద నిర్వహిస్తారు. అనంతరం గ్రామమంతా ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీనికితోడు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు, భజనలు, కీర్తనలతో సందడి వాతావరణం నెలకొంది. నాలుగవ శనివారం కావడంతో వెంకటేశ్వరస్వామి భక్తులు భజనలు చేస్తూ వీధుల్లో గరుడ దీపంతో ఊరేగిస్తున్నారు.

విద్యాలయం సమీపంలో మద్యం దుకాణం వద్దు

– ప్రజాసంఘాల ఆందోళన

కోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

కోటలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఎస్సీ గురుకులానికి వెళ్లే మార్గం మధ్యలో ప్రభుత్వం మద్యం దుకాణం ఏర్పాటు చేయనుండటంతో శనివారం దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు షేక్ షంషుద్దిన్, దారా సురేష్, నారాయణలు మాట్లాడుతూ గురుకులంలో 600 మందికి పైగా చదువుకుంటున్నారని చెప్పారు. ఈ మార్గంలో విద్యార్థులు, ఉపాధ్యాయినులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. అధికారులు ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయాలని సూచించడం సబబు కాదన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం మద్యం దుకాణాల వైపు విద్యార్థులను నడిపించే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునఃపరిశీలించి మద్యం దుకాణాన్ని ఇతర ప్రాంతానికి తరలించాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మర్రి అనిల్, గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగునాడు అధ్యక్షుడు చెంగల్‌రావు, విన్నమాల అశోక్,

న్యాయానికి సంకెళ్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

న్యాయానికి సంకెళ్ల అనే నిరసన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిందని కోట పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దిన్ పిలుపునిచ్చారు. ఆయన శనివారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయించి న్యాయానికి సంకెళ్లు వేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియంత పోకడలు దేశమంతా తెలిసేలా ఆదివారం రాత్రి 7 గంటల నుంచి 7.03 గంటల మధ్య చేతులకు తాడు లేదా రిబ్బన్ కట్టుకొని నిరసన తెలియజేయాలన్నారు. న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు అని నినాదాలు చేయాలని సూచించారు. చంద్రబాబునాయుడు ధర్మ పోరాటానికి మద్దతుగా పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నేటి నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

కోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కోటమ్మ ఆలయం దసరా వేడుకలకు సిద్ధమైంది. ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు. ఆ మేరకు ఆయన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కోటమ్మ భక్తులకు నిజరూపంలో దర్శనమివ్వనున్నది. 16న బాలాత్రిపురసుందరి, 17న గాయత్రిదేవి, 18న అన్నపూర్ణదేవి, 19న శ్రీమహాలక్ష్మి, 20న సరస్వతీదేవి, 21న లలితా త్రిపురసుందరీ దేవి, 22న దుర్గాదేవి, 23న మహిషాసురమర్దని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు.

బ్రాహ్మణ కుటుంబాలకు ఫలసరుకులు పంపిణీ

కోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ప్రవాస భారతీయులచే బ్రాహ్మణ కుటుంబాలకు ఫల సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని కోట మండలం సిద్దవరం గ్రామంలో శ్రీకల్యాణ రామాలయంలో అమావాస్యను పురస్కరించుకొని శ్రీసీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతులు, వారి కుమారులు, కుమార్తె మధుకిరణ్‌రెడ్డి, లావణ్యల ఆర్థిక సౌజన్యంతో 20 మంది అర్చకులు, పురోహితులకు తిరుపతి జిల్లా అర్చక సలహామండలి సభ్యులు దివి అనంతబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, ధ్రువకుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ అర్చకత్వం, పురోహితాన్ని కులవృత్తిగా స్వీకరించిన బ్రాహ్మణ కుటుంబాలకు ఎంతో కొంత సహాయం చేయాలని రూ.70 వేలు విలువ చేసే ఫల సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య ప్రముఖ పురస్కార గ్రహీత వాకాని కృష్ణప్రసాద్, వంశీప్రియ, సుప్రియ, శ్రీనివాస్, లక్ష్మీకుమారి, ముసులూరు సురేంద్రరెడ్డి, సునీల్, గురుప్రసాద్, శివకుమార్, నరేష్, రూపేష్, సుబ్రహ్మణ్యం, సాయిబాబా, విజయ్, శ్రీవాణి, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీ దుకాణంలో మంటలు చెలరేగి ఒకరికి స్వల్పగాయాలు

నాయుడుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఓ టీ దుకాణంలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. గ్యాస్ లీక్ కావడంతో దుకాణంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో టీ దుకాణం యజమాని మాధవ్‌సింగ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

ఆయుర్వేద వైద్యశిబిరంలో మందులు పంపిణీ

తడ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తడ మండలం చినమాంబట్టులో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. తిరుపతికి చెందిన సోమసుందర మహర్షి గతంలో ఆయుర్వేద వైద్య విజ్ఞానంలో ఎంతో ప్రతిభ చూపించి పేరు తెచ్చుకున్నారు. ఆయన స్వగ్రామం తడ మండలం చినమాంబట్టు. ఇక్కడ ఆయన కుటుంబానికి చెందిన డాక్టర్ ప్రతాప్ కిరణ్, డాక్టర్ చిల్లమూరు శిల్పల ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిపారు. మాంబట్టుతో పాటు సమీప గ్రామాలలోని 150 మందికి ఉచితంగా మందులు పంచిపెట్టారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో శనివారం పూజలు

తడ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తడ మండలం చినమాంబట్టులోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహాలయ అమావాస్య పర్వదినం సందర్భంగా కార్యక్రమాలు జరిపారు. దీనికితోడు తిరవణి నెల నాలుగవ శనివారం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు డాక్టర్ కారణి మునుస్వామి, ఎస్.రాఘవేంద్రరావు, ఆలయ కమిటీ చైర్మన్ మునిశ్రీనివాసులు, నందారెడ్డి, భాస్కర్, దేవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

తెదేపా నాయకుడు షెక్.జలీల్ ఆహ్మద్

కోట,అక్టోబర్ 14 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తెదేపా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్.జీలిల్ ఆహ్మద్, శనివారం కోటలో విలేకర్లుతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి తమ జీవితాలను బాగు చేస్తారనే గంపెడు ఆశతో జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలు గెలిపిస్తే ఆపదవిని పూర్తిగా తన స్వార్థానికి ,కక్ష సాధింపులకు మాత్రమే వినియోగిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షం లేకుండా చేద్దామనే ప్రయత్నాల్లో ఉన్నారన్నారు. ఆయన వల్ల చంద్రబాబు ఆరోగ్యంతో పాటు ప్రాణానికి కూడా ప్రమాదం ఉందన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై రాజకీయ చేయడం సరికాదన్నారు. అయనకు ఏం జరిగినా దానికి పూర్తిగా జగన్‌మోహన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇసుక,మద్యం అమ్మకాల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సమావేశంలోమాజీ మండలాధ్యక్షుల మానికల పవన్ కుమార్, కోట పట్టణ తెదేపా అధ్యక్షులు, షెక్.షంషదీన్, కందల బాలకృష్ణ, గుర్రం అశోక్‌కుమార్, నౌషాద్, నాయబ్ రసూల్‌కోటబిట్‌ఎంపిటీసి దారా సురేష్,వెంకనపాళెం సర్పంచ్ కె.మదుయూదవ్,తదితరులు పాల్గొన్నారు.

జెండా ఉ

పులిశ్రీకాంత్‌కు న్యాయం చేయండి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి చెందిన దళిత నాయకుడు పులిశ్రీకాంత్‌కు న్యాయం చేయాలని కోరుతూ శనివారం ఆయన



సతీమణి పుష్ప శనివారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డికి విన్నవించారు. దళిత నాయకుల అభ్యర్థనను అందుకున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి దళితరుల భూములు, వ్యవహారాలకు ఎవరు అడ్డువచ్చినా సహించేది లేదంటూ వివరణ ఇచ్చారు. దళితుల భూముల్లో కొందరు అధికార పార్టీ మద్దతు దారులమంటూ బెదిరించి ప్రవేశించినట్లు దళిత నాయకులు శాసనసభ్యుని దృష్టికి తెచ్చారు. ఈ ఆక్రమణలకు సంబందించి నెల రోజులుగా దళిత సంఘ నాయకుడు జైభీమ్ వ్యవస్థాపక నాయకులు పులిశ్రీకాంత్ పోరాడినందుకు భూ యజమానులతో పాటు తన భర్తపై కూడా పోలీసులు అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెడుతున్నారని పుష్ప, దళిత సంఘ నాయకుడు బిట్టులు శాసనసభ్యుని నివాసంలో విన్నవించారు. తమ హక్కుల గురించి అడిగినందుకు మేరుం ఆనందయ్య, మెరుం పరంధామయ్య, మెరుం ధనలక్ష్మీ, మాజీ సైనికుడు తమకు అండగా వచ్చినందుకు ఆతనిపై అక్రమంగా కేసులు బనాయించారని ధ్వజమెత్తారు. ఈ సంఘటనకు సంబంధించిన అంశాలను నిజనిర్ధారణ కమిటి నియమించి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. దళిత న్యాయవాది శాసనసభ్యుని ఇంటికి రావటంతో అడబిడ్డగా భావించి ఆమెకు సారె శివయ్య ప్రసాదాలను అందించారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు:

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్) అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఏర్పేడు మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎఈఈ వాసుదేవరావు తెలిపారు. శనివారం వి.వాసుదేవయ్య మాట్లాడుతూ గతంలో సిమెంటు దిమ్మెలు ఏర్పాటు చేసి రోడ్డు కంటె దిగువ స్థాయిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చిన్న పిల్లలు పశువులకు అంది ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి వాటిని మరింత ఎత్తులో నిర్మించుటకు చర్యలు తీసుకుంటున్నామని వాసుదేవయ్య వివరించారు. మండలంలోని వ్యాస్‌నగర్ కోబాక రోడ్డు మార్గంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నిబంధనలు కొందరికే పరిమితమా?

శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాయంలో వాహనాల పార్కింగ్‌కు సంబంధించిన నిబంధనలు కొందరికే పరిమితమా? అనే

చర్చ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే ద్విచక్రవాహనాలను దేవస్థానం సిబ్బంది కూడా తమ వాహనాలను నాలగవ గేటుకు బయటే పార్కింగ్ చేస్తున్నారు. అయితే పరిపాలనా భవనాల వద్ద ద్విచక్రవాహనాలు ఎవరివి? అనేది చర్చ నీయాంశంగా మారింది. ఇక్కడ ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేయటం గమనిస్తే మరి నాల్గవ గేటు వద్ద గస్తి కాస్తున్న సెక్యూరిటి ఎలా అనుమతించారన్నది గమనించదగ్గ విషయం. అంటే దేవస్థానంలో అధికారులు, సిబ్బంది కన్నా రాజ్యాంగేతరులుగా మారిన దళారులను కట్టడి చేసే ధైర్యం ఇటు సెక్యూరిటికి గాని అధికారులకు కూడా లేదని చెప్పవచ్చు. ఈ ద్విచక్రవాహనాలను పరిపాలనా భవనాల వద్ద పార్కింగ్ చేయటం వల్ల అతిథుల కార్లు నిలుపుకోవటానికి ఇబ్బందిగా మారుతుంది. మరి ఇప్పటికైనా ఇక్కడ ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేయటంపై దృష్టి సారించాల్సి ఉంది.

రాష్ట్రాభివృద్ధికోసం చంద్రబాబును ముఖ్యమంత్రి కావాలి

-బొజ్జలరిషితారెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధికోసం చంద్రబాబును ముఖ్యమంత్రి కావాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి అన్నారు. బాబుకోసం మేము సైతం అన్న కార్యక్రమంలో భాగంగా పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని 2 మరియు 3 వార్డుల్లోని భాస్కరపేటలో ఆమె పర్యటించారు. శనివారం ఆమె వార్డుల్లో పర్యటించిన సందర్భంగా గజమాల, దుశ్శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా రిషితారెడ్డి ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీచేస్తూ అధికారపార్టీ అవలంభిస్తున్న విధానాలను ఎండగట్టాలని ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి ఉందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అని తెలుగుదేశంపార్టీ హయాంలోనే నియోజకవర్గంలోను, పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలోను అభివృద్ధి చేసామన్నారు. రాష్ట్రంలో చిన్నారులు, యువతులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని, దిశ పోలీస్‌స్టేషన్లు కేవలం అలంకారప్రాయంగా మాత్రమే మారాయన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి నాందిపలకాలన్నారు. అక్రమ కేసులు బనాయించి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడుపై కేసులు పెట్టారని ఆయన త్వరలోనే బయటకు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, బిసి పట్టణ నాయకులు పోలూరుశ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు చక్రాల.ఉష, మాజీ కౌన్సిలర్ శెంజిగరంసుప్రజ, ఇందిరాపవార్, ప్రధాన కార్యదర్శి కాసంరమేష్, వజ్రంకిషోర్, మిన్నల్‌రవి, డివినారాయణ, ఖాదర్‌బాషా, అస్మత్, సల్లాగోవిందు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

దసరా మహోత్సవాల్లో భక్తులకు అసౌకర్యాలు కలిగించవద్దు

-ఆలయ చైర్మన్

శ్రీకాళహస్తి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఈనెల 15నుంచి ప్రారంభమవుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలుగా వెలసిన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయం, బంగారమ్మ ఆలయాలను శనివారం ఆయన సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న అర్చకులకు పలుసూచనలను, సలహాలను అందించారు. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. భక్తులకు తాగునీటి వసతి ఉండాలని తెలిపారు. ప్రతినిత్యం అభిషేక సేవ అలంకారాలు భక్తులు తిలకించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోజుకొక్క అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిస్తారని భక్తులు హజరై వివిధ దర్శించుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలస్వామి స్వర్ణమూర్తి, లీలాకుమార్, భాస్కర్‌రెడ్డి, పెరుమాళ్, పరమేశ్వరయ్య, సునీల్, ప్రసాద్ మరియు దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

అంకాళమ్మ ఆలయం వద్ద అన్నదానం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పివిరోడ్డులో వెలసి ఉన్న అంకాళమ్మ ఆలయం వద్ద గత రెండు సంవత్సరాల నుంచి ప్రతి నెల

అమావాస్య రోజున మరాఠీపాళెం వాస్తవ్యులు అయిన బాలాజీరావు, యశ్వంత్‌రావుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈనెల అన్నదానానికి సహాయసహకారాలు అందించిన క్రాంతికుమార్, డాక్టర్ కృపానిధి, ఉమేష్‌రావు, ఉపేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, రాఘవేంద్ర, గణేష్‌బాబు, వినీత్‌రెడ్డి, నాగేష్, బాబ్జీరావు, వినోద్‌రావు, అనూష, షర్మిళ, కల్పన, శ్రీరాం, అరుణ్, అమరనాథ్, శివకుమార్, రెడ్డివారి నారేంద్ర వరప్రసాద్, లీలామోహన్, దిలీప్, మయూర్ ప్రసన్న కార్తీకేయన్, చేతలిశర్మ, జయంత్‌సింగ్, ఆనంద, దీపన్యయాదవ్, జయగణేష్, హరిహరకుమార్, శివప్రసాద్, వినోద్‌కుమార్ సహకారంతో తొలుత అమ్మవారికి పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు.

స్విమ్స్ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల 3వ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహణ

తిరుపతి టౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త

స్విమ్స్ యూనివర్సిటీలో 2023 - 24వ విద్యా సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల కొరకు బిఎస్‌సి (నర్సింగ్), బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బిపిటి), బిఎస్‌సి (పారామెడికల్) కోర్సుల నందు ప్రవేశం కొరకు 3వ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు స్విమ్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ తెలిపారు. అక్టోబర్ 16 నుండి 18 వరకు స్విమ్స్ వైబ్ సైట్ నందు పొందు పరచిన లింకు ద్వారా కోర్సుల ఎంపికను తప్పనిసరిగా చేసుకోవాల్సిందిగా ఇది వరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను కోరారు. 3వ కౌన్సిలింగ్ కోర్సుల యొక్క వివరాలు అనగా సీట్ల సంఖ్య, ఫీజు వివరాలు, ఎంపిక విధానం వెబ్ ఆప్షన్ లింక్ కొరకు, ఇతర వివరాలు కొరకు స్విమ్స్ వెబ్ సైట్‌ను సందర్శించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు 16 నుంచి కోచింగ్ క్యాంపు

నగరి, అక్టోబరు 14 ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలకు ఈ నెల 16వ తేదీ నుంచి పుంగనూరు బీఎంఎస్ క్లబ్‌లో కోచింగ్ కాయంపు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు అందరూ కోచింగ్ క్యాంపుకు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు క్యాంపు నిర్వహిస్తామన్నారు. పుంగనూరు పీడీ రామచంద్ర, పీడీలు వెంకటేశ్వరులు, రాజేంద్రలు క్యాంపులో బాల, బాలికలకు శిక్షణ అందిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు 16వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు క్యాంపుకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వివరాలకు 9440934507 నంబరుకు సంప్రదించాలన్నారు.

షోరూమ్‌పై దాడి సంఘటనలో 9 మందిపై కేసు నమోదు

నగరి, అక్టోబరు 14 ప్రభాతవార్త:

టీడీపీ నాయకులు శుక్రవారం నిర్వహించిన ర్యాలీలో వైసీపీ పార్టీకి చెందిన నాయకుడు ప్రత్యూష్‌కు చెందిన ఎస్‌ఆర్ మోటార్స్ షోరూంపై దాడి చేసిన సంఘటనలో 9 మందిపై శనివారం కేసు నమోదు చేసినట్టు సీఐ సురేష్ తెలిపారు. తన యజమాని లేని సమయంలో షోరూంపైకి వచ్చిన టీడీపీ నాయకులు ఇ.ఎస్.శ్రీనివాసన్(కేవీపీఆర్‌పేట),జె.శివకుమార్(మాంగాడు),దీనదయాళ్(ముడిపల్లి), తులసి లింగం, ఎంఎం చంద్రశేఖర్(ఏకాంబరకుప్పం), కన్నయ్య(ఏకాంబరకుప్పం దళితవాడ), టి.ఎం.మాణిక్యవాసన్, వి.పి.హరి, కె.ఎం.వడివేలు(పుదుపేట), రాళ్లు విసురుతూ యజమానిని దుర్భాషలాడుతూ దుకాణాన్ని మూసి వేయాలని అరచారని, షోరూంను ధ్వంసం చేశారని ఎస్‌ఆర్ మోటార్స్ మేనేజర్ శరవణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి 9 మందిపై కేసు నమోదు చేశామన్నారు.

కుట్ర, అరాచకం కలగలిసిందే జగన్ పాలన

-చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటం....పులిపై స్వారి చేసినట్లే

-మీ ఇంటివద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమంలో నాని

తిరుపతిరూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

కుట్ర, అరాచకం కలగలుపుగా రాష్ట్రంలో జగన్ పాలన కొనసాగుతుందని, రాష్ట్రంలో వైకాపా దురాగతాలు చరమ అంకానికి చేరుకున్నాయని చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పలివర్తి నాని అన్నారు. శనివారం పుదిపట్లలో మీ ఇంటివద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటం...పులిపై స్వారి చేసినట్లే అని, బాబుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దొంగ ఓట్ల ప్రక్రియ వేగం పుంజుకొంటుందన్నారు. అడ్డదారిన నడుచుకునే ఏ ఒక్క అధికారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. అధికారులు తప్పుడు పనులు చేసి, ముప్పును కొరి తెచ్చుకోవద్దని సూచించారు. తాయిళాలకు తల ఊపే సమయం దాటిపోయిందన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో తనను ఆదరించి గెలిపిస్తే, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని తెలిపార్లు.టిడిపి నాయకులు అలిమినేని మధు, కత్తి సుధాకర్, బిరుదాల భాస్కర్‌రెడ్డి, విప్పర్ల లోకేష్ నాయుడు, కాయం వెంకటేష్, దామినేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ స్కేటింగ్ పోటీలు

తిరుపతి (క్రీడా), అక్టోబర్ 14, ప్రభాతవార్త

తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం జిల్లా స్థాయి స్కూల్ గేమ్ స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్కూల్ గేమ్ సెక్రటరీ విజయ్ కుమార్, స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టేటింగ్ కోచ్ విజి ప్రేమనాథ్, పిఈటిలు శ్రీమన్ నారాయణ రెడ్డి, శ్రీధర్, ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

జిల్లా ఎస్‌జిఎఫ్ జూడో పోటీలు ప్రారంభించిన జయరామయ్య, కిరణ్

తిరుపతి (క్రీడ), అక్టోబర్ 14, ప్రభాతవార్త

జిల్లా జూడో సంఘం జెన్ అకాడమి కార్యదర్శి చీనెపల్లి కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి జయరామయ్య, రమణ రెడ్డిల సమక్షంలో చిత్తూరు జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ జూడో పోటీలను ఎస్‌పిజెఎన్‌ఎం హై స్కూల్ నందు ఉదయం 8 గంటలకు ప్రారంభించారు. మదనపల్లి వాసి ఎన్‌ఆర్‌ఐ టూటుకూరి శ్యాం సుందర్ రాష్ట్ర స్థాయిలో పాల్గొను జిల్లా జట్టుకు యూనిఫాం ఇస్తానన్నడం ఆనందదాయకం అని కిరణ్ కుమార్ అన్నారు. జిల్లా జూడో జట్టు ఎంపిక డిఎస్‌ఎ జూడో కోచ్ గోపి, మురళి కృష్ణ పర్యవేక్షణలో జరిపారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 80 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిలు ప్రసన్న లక్ష్మి, సునిత, శివ, రేఖారాణి, పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుండి 30 వరకు జెడ్‌పిహెచ్‌ఎస్ చిగిచెర్ల, శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొంటారు.

మహిళల ఆరోగ్య రక్షణ,భద్రత కోసమే తేజో భారత్

శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్‌లోని బాలికల ,మహిళల ఆరోగ్యరక్షణ, భద్రత కోసమే తేజో భారత్ సంస్థ అని వ్యవస్థాపకురాలు కోలా విశాలి అన్నారు. శనివారం ఆమె శ్రీకాళహస్తిలో విలేకరులతో మాట్లాడుతూ పలు ఆసక్తికర అంశాలను వివరించారు. ఉదయం నుంచి తాము చుట్టుపక్కల ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, గ్రామాల్లో పర్యటించినట్లు వివరించారు. తమ పర్యటన 'మైన్ స్ట్రుపిడియా' సౌజన్యంతో అవగాహన కల్పించారు. తమ పర్యటనలో 5వేల మందికి రుతు స్రావానికి సంబందించి అవగాహన కల్పించామని వాటికి సంబంధించిన పుస్తకాలను అందించామన్నారు. శానిటరీ పాడ్స్‌ను అందించినట్లు వివరించారు. కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ధృడంగా,రక్షణతో ఉంటే కుటుంబం అభివృద్ధితో పాటు నవసమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్నారు. రాష్ట్రంలో బాలికలకు బాడీ సేఫ్టి,మహిళలకు రుతుస్రావం,శుభ్రత నియమాల మీద అవగాహన కల్పించే ఏకైక సంస్థ తేజో భారత్ అని సామాజిక మార్పు కోసం తమ సంస్థ కృషి చేస్తుందని విశాలి వివరించారు.

బ్రహ్మకుమారి సిస్టర్స్‌కు స్వాగతం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజాపిత బ్రహ్మకుమారి సమాజానికి చెందిన ప్రతినిధులు విచ్చేసారు. వారికి శనివారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. 40 మంది ప్రతినిధులు రాగా వారికి చైర్మెన్ స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు శనివారం రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తిరుపతికి చెందిన శర్వాణి కుటుంబసభ్యులు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సురేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

అక్రమంగా కేసులు పెట్టిన ఏ ఒక్క అధికారిని వదలం

ప్రెస్‌క్లబ్‌లో పోలీసుల అరెస్టులపై ఎస్పీకి వినతి

టిడిపి, జనసేన, సిపిఐల ఆగ్రహం

తిరుపతి టౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే విధంగా వైకాపా ప్రభుత్వంలో పాలక ఫ్యాన్ పార్టీని ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు చేసే విధానాన్ని మొన్నటి వరకు చూసామని, సాక్షాత్తు నిన్న బాధితులకు దేవాలయం లాంటి ప్రెస్ క్లబ్ సాక్షిగా జనసేన మహిళలను శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసి 307 కేసులను పెట్టి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లడం సిగ్గుచేటని జనసేన పార్టీ జిల్లా అధిష్టానం, టిడిపి, సిపిఐలతో కలిసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖండించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ ఖాకీలు వైకాపాకు సలాం చేస్తూ ఐపిసి సెక్షన్లకు బదులు వైసిపి సెక్షన్లను పోలీసు అధిష్టానం ఫాలో అవుతున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో పెట్టి కేసులకు మించి 307, పాలక పార్టీ అన్యాయాలను వ్యతిరేకిస్తే నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా శాశ్వతం కాదని త్వరలో జనసేన, టిడిపి ప్రభుత్వం రానున్నదని ఇది అధికారులంతా గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిలో కక్ష పూరితమైన కడప సంస్కృతిని తీసుకువచ్చారని పోలీస్ అధికారులకు సోమవారం లీగల్ నోటీసులు పంపనున్నామని, తమపై తప్పుడు కేసులు పెట్టిన వారిని కోర్టు బోనులు నిలబెడతామని, న్యాయపరంగా వారికి శిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. ఇటీవల ప్రతిపక్షాలపై పెట్టిన ఎన్నో 307 కేసులు న్యాయస్థానంలో కొట్టివేయబడ్డాయని గుర్తు చేశారు. ఎందుకు పోలీస్ యంత్రాంగం అత్యుత్సాహం చేస్తున్నదో అర్థం కావడం లేదని, వైసిపి ప్రభుత్వం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్, జనసేన పార్టీ నేతలు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్, రాజా రెడ్డి, రాజేష్, సిపిఐ నేత మురళి, జనసేన, టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

సుగుణమ్మ నువ్వు తిరుపతి వాసేనా..

తిరుపతి అభివృద్ధిని అడ్డుకోవడం న్యాయమేనా..

ప్రశ్నించిన వైకాపా మహిళలు

తిరుపతి టౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త

టిటిడి అంటే తిరుమల తిరుపతి దేవస్థానం అని ఇందులో తిరుపతి ఇమిడి ఉన్నదని తిరుపతి లేనిదే టిటిడినే లేదని అలాంటి టిటిడి వార్షిక ఆదాయంలో ఒక శాతం తిరుపతి అభివృద్ధి కోసం కేటాయించడంలో తప్పులేదని, తిరుపతిలో పుట్టి పెరిగిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు తెలియకపోవడం బాధాకరమని వైకాపా మహిళలు సాయి కుమారి, పునీత, శాంతారెడ్డి, పుష్ప యాదవ్, గీతా యాదవ్, పద్మజాలు విమర్శించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మీడియా ముందు మహిళలు మాట్లాడుతూ ఎమ్మెల్యేలుగా సుగుణమ్మ ఆయన భర్త వెంకటరమణలు కొనసాగిన కాలంలో తిరుపతిని ఎంత వరకు అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సారధ్యంలో కార్పొరేషన్ ఉప మేయర్ అభినయ రెడ్డి మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర ఎన్నో పూర్తి చేసి తండ్రికి తగ్గ తనయుడుగా నిలిచారని సుగుణమ్మకు పోటీ అభినయ్ అని తెలిసి ఈ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నవోదయలో 9, 11వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులకు 31న చివరి తేదీ

తిరుపతి (క్రీడా), అక్టోబర్ 14, ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2024 - 25 విద్యా సంవత్సరానికిగాను 9వ తరగతి, 11వ తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుకు చివరి గడువు అక్టోబర్ 31 వరకు ఉంటుందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్. విశ్వనాథ రెడ్డి తెలియజేసారు. 9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, 11వ తరగతి కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. పై తరగతులకు దరకాస్తు చేసుకొనుటకు గాను 2023 - 24 విద్యా సంవత్సరం నందు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలు అర్హులని తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2009 మే 1 నుంచి 2011 జూలై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2007 జూన్ 1 నుండి 2009 జూలై 31 మధ్యన జన్మించిన వారై ఉండాలని, పరీక్షా తేది 10 ఫిబ్రవరి 2024న ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు 8688888802, 9399976999 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు వడమాలపేట విద్యార్థుల ఎంపిక

వడమాలపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరు జిల్లా పాఠశాల క్రీడలు సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూలు తిరుపతిలో జరిగిన జూడో జట్టు ఎంపిక పోటీల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వడమాలపేట విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 బాలికల విభాగంలో లీల 6వ తరగతి 23 కేజీలు, ప్రియదర్శిని 9వ తరగతి 36 కిలోలు, భవిత 9వ తరగతి 40 కేజీలు, యశ్వంతి 44 కేజీలు, అండర్ 17 బాలికల విభాగంలో సాహితి 9వ తరగతి 44 కేజీలు మొదటి స్థానంలో నిలిచారు. అండర్ 14 బాలుర విభాగంలో దేవాహర్ష 6వ తరగతి 25 కేజీలు, అనస్ 9వ తరగతి 35 కిలోలు, పూడి శ్రవణ్‌కుమార్ 9వ తరగతి 50 కిలోలు అండర్ 17 బాలుర విభాగంలో మన్సూరు ఆలం 10వ తరగతి 66 కిలోలు, ధనుష్ కుమార్ 90 కిలోలు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అక్టోబరు 28వ

వైకాపా నేత పద్మనాభరెడ్డికి ఘన నివాళులు

వాకాడు, అక్టోబర్ 14 ప్రభాతవార్త : వైకాపా రాష్ట్ర సీనియర్, నాయకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి అన్నా, స్వర్గీయ డాక్టర్ నేదురుమల్లి పద్మనాభరెడ్డికి రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. శనివారం పద్మనాభరెడ్డి ఉత్తరక్రియలు కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో రామ్‌కుమార్‌రెడ్డి పద్మనాభరెడ్డి గృహం వద్ద వచ్చిన వారిని పలకరిస్తూ పెదనాన్న అయినా పద్మనాభరెడ్డి స్మృతులను గుర్తు తెచ్చుకుంటున్నట్లు కనపడినది. దివంగత పద్మనాభరెడ్డికి నివాళులు అర్పించిన ప్రముఖులలో నేదురుమల్లి జనార్ధరెడ్డి తనయులు గౌతమ్ రెడ్డి, గూడూరు శాసన సభ్యులు వెలగపల్లి వరప్రసాద రావు, సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ ఎం మురళీధర్, ప్రముఖ పారిశ్రామికవేత్త కొడవలూరు సుబ్బారెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు, పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి, చేవూరు దేవా, టిడిపి సీనియర్ నాయకులు పనబాక కృష్ణయ్య, ఎలసిరి గోపాల్‌రెడ్డి, పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, వాకాడు మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, కల్లూరు సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయ్ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి రౌతు రామకృష్ణ, జేఏసి కన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు, మాజీ ఎంపిపి వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దువ్వూరు మధుసూధన్ రెడ్డి, వాకాడు గ్రామ పంచాయతీ ఉప ప్రథమ పౌరుడు పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వైకాపా నాయకులు, ఎన్‌బికెఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు, సిబ్బంది, గూడూరు సూళ్ళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలకు చెందిన వైకాపా నాయకులు, పద్మనాభరెడ్డి, అభిమానులు, బంధుమిత్రులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

మా వెంట ప్రజలు ఉన్నారు ప్రజా బలంతో గెలుస్తా : ఎమ్మెల్యే

రేణిగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త:రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పినట్టు ప్రజలు వైసీపీతో ఉన్నారని ప్రజాబలంతో వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరుతామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి నొక్కి వక్కాణించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి రేణిగుంట పంచాయతీలోని రాజమాత కల్యాణ మండపం, రైల్వే క్వార్టర్స్, బాలాజీ నగర్, సీబీఐడీ కాలనీల్లో సర్పంచ్ నాగేషం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఆయనకు ప్రజలు గజమాలతో స్వాగతం పలికి, శాలువలు కప్పి, పూల బొకేలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. గడప గడప వద్ద ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాల్సి ందిగా అధికారులను ఆదేశించారు. సీబీఐడీ కాలనీలో వార్డు మెంబర్లు పద్మావతి, మరియమ్మ ఆధ్వర్యంలో యువజన నేతలు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. అంతకు ముందు వైసీపీ నేత రిటైర్డ్ రైల్వే ఉద్యోగి జాన్ బాబు ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయించారు. ఎమ్మెల్యే గడప గడపకు కార్యక్రమం అధ్యంతం వైభవంగా జరిగింది. ప్రజల అభిమానానికి ఎమ్మెల్యే ఉబ్బి తబిబ్బయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి,వైస్ ఎంపీపీ సుజాత, రేణిగుంట వైసీపీ సీనియర్ నేతలు జువ్వల దయాకర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, మండల వైసీపీ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్,షబ్బీర్ అహ్మద్, ఇరానీ ఖాదిర్, యువజన నేతలు ఎంజిరెడ్డి, సందీప్‌రెడ్డి, తూకివాకం సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ జువ్వల ధనంజయరెడ్డి, తారక రామానగర్ వైసీపీ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి(ఎంఎస్ఆర్), గురవరాజుపల్లి రహీం, జిల్లా వైసీపీ బీసీ విభాగ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, మహిళ నాయకులు అరుణదేవి, ఈశ్వరి, బుజ్జమ్మ, వార్డు మెంబర్లు రమణ, ఉప్పు రమణ, ఇన్బానాథన్, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యక్తి కాదు మహాశక్తి

టిడిపి డాక్టర్స్ లీగల్ సెల్ సభ్యులు డాక్టర్ ధరణి

తిరుపతి టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త : ప్రపంచ రాజకీయ మేధావులలో ఒకరుగా గుర్తింపు పొందిన నారా చంద్రబాబు నాయుడు సామాన్య వ్యక్తి కాదని, ఓ మహాశక్తి అని టిడిపి డాక్టర్స్ లీగల్ సెల్ సభ్యులు డాక్టర్ ధరణి కొనియాడారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా ముందు ఆ విభాగం సభ్యులు హర్షవర్ధన్, చైతన్య, మురళి, బాలకృష్ణ తదితరులతో కలిసి ధరణి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి 73 సంవత్సరాలు కలిగిన చంద్రబాబు నాయుడుకు ప్రముఖ వైద్యులచే హెల్త్ చెకప్‌లు చేయిస్తూ, హెల్త్ బులేటిన్‌ను అవసరానుగుణంగా విడుదల చేస్తూ ఉండాలని డిమాండ్ చేశారు. హెల్త్ చెకప్‌లను ఎవరి చేత చేయిస్తున్నారో తలిపారని, రాజమండ్రి జైలు అధికారిచే చంద్ర బాబు ఆరోగ్య పరిస్థితిని వెల్లడించడం దారుణమన్నారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ఎన్టీఆర్ ట్రస్ట్ తదితర ఎన్టీఆర్ సేవా విభాగాలలో పని చేసే తాము చంద్రబాబు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పై బాధ్యత తీసుకుంటున్నామన్నారు. రాజమండ్రిలోని సూపర్ స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో హెల్త్ చెకప్‌లు చేయించి ఆరోగ్యం కుదుట పడేవరకు అక్కడే బాబును ఉంచాలన్నారు. త్వరగా విడుదలై ప్రజల్లోకెళ్తానన్న నమ్మకం చంద్రబాబులో ఉందని చంద్రబాబు క్యారెక్టర్‌ను కొనియాడారు.

వృత్తిలో అంకితభావంగా - అందరికీ ఆదర్శంగా...!

-కుయ్ కుయ్ వాహనంలో పురుడు పోస్తున్న పుంగనూరు కుర్రాడు

చౌడేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త : వృత్తిలో ఇమడలేక పారిపోయిన వారిని మనం చూశాం... ప్రభుత్వ కొలువుల్లో పనిచేయక ప్రజల సొమ్మును జీతం రూపంలో తీసుకొని అల్లాటప్పాగా తిరిగే మహాను భావులూ మన కంట పడుతుంటారు...మరికొందరు వృత్తిని ప్రాణంగా భావించి రాత్రనకా, పగలనకా పనిచేస్తూ అందరి మన్ననలూ పొందుతారు... 108 వాహనంలో పనిచేస్తూ ఎందరో చిన్నారులకు పురుడు పోసిన పుంగనూరు కుర్రాడు గణేష్ ఈ కోవకు చెందినవాడే... పుంగనూరు పట్టణానికి చెందిన జి.గణేష్ స్థానిక ప్రభుతాస్వసుపత్రిలో 108లో పనిచేస్తున్నాడు. సాధారణంగా అత్యవసర కేసులు వస్తే ప్రభుత్వ నిబంధనలకు లోబడి కొందరు పనిచేస్తారు. అయితే గణేష్‌లో వున్న సేవా లక్షణాలు మెండుగా వుండటంతో అడవుల్లోకి వెళ్ళి తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాడు. ఇటీవల ముదిరెడ్డిపల్లికి చెందిన వసంత అనే మహిళ మధురమలై అడవిలో పురిటి నొప్పులతో వుండగా విషయం చరవాణి ద్వారా తెలుసుకొన్న గణేష్ హుటాహుటిన అడవికి చేరుకొని దారి లేకపోవడంతో గర్భవతి భర్త రాజశేఖర్ సాయంతో వసంతను తీసుకొచ్చి అక్కడే పురుడు పోసి తల్లీబిడ్డలను కాపాడాడు. అదే విధంగా మరి కొన్ని ప్రాంతాల్లో పలువురు చిన్నారులకు 108వాహనంలోనే ఊపిరి పోశాడు. ఆయన సేవలను గుర్తించిన 108జిల్లా మేనేజర్ గణేష్‌ను అభినందించడమే కాకుండా అతనికి ఉత్తమ పురస్కారంతో గౌరవించారు. అత్యవసర సమయాల్లో తనదైనశైలిలో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తున్న పుంగనూరు కుర్రాడు గణేష్ అందరికీ ఆదర్శ ప్రాయుడు. ఆయన సేవలకు స్థానికులు అభినందిస్తున్నారు.

పల్లె రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

చిత్తూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త:పల్లె రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను సత్వరం పరిష్కరించాలని స్థానిక విద్యుత్ అధికారుల దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్ళినా ఫలితం లేదని తెలుగుదేశం నాయకులు ఎస్పీడిఎల్ సిఎండికి శనివారం విన్నవించారు. గ్రామాల్లో అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైద్యశాలల్లో సైతం సరైన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే సర్దుబాటు ఛార్జీల పేరిట మూడు సంవత్సరాలుగా వున్న బిల్లులన్ని మళ్ళీ కట్టాలని నోటీసులు ఇస్తున్నారని, అలాగే సర్‌ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీల పేరిట ప్రజలను అదనపు ఛార్జీలు మోపుతున్నా రన్నారు. వ్యవసాయ కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసుకొన్న రైతులు ట్రాన్స్‌కో కార్యాలయాల చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం కన్పించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పినప్పటికీ వారికి సైతం పెద్ద ఎత్తున కరెంటు బిల్లులు వస్తున్నాయన్నారు. అలాగే వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లను రైతులు వ్యతిరేకిస్తున్నప్పటికీ వారి నుండి బలవంతంగా ఆధార్‌కార్డులు, పాస్ బుక్‌లు సేకరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ యువ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీతో కూడిన విద్యుత్ అందించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్పీడిసిఎల్ సిఎండిని కలిసిన తెలుగుదేశం నాయకుల్లో మోహన్‌రాజ్, మేషక్, మధుయాదవ్, సప్తగిరిప్రసాద్, వినోద్‌కుమార్ తదితరులు వున్నారు.



కలియుగదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన తిరుమల

ప్రభాతవార్త, తిరుమల

క్రీడలతో మానసికోల్లాసం : ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

తిరుపతి రవాణా, అక్టోబర్ 14 ప్రభాతవార్త : విద్యుత్ ఉద్యోగులు వివిధ క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసికోల్లాసాన్ని పెంపొందించుకోవాలని ఏపీఎస్పిడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు సూచించారు. ఏపీఎస్పీడీసిఎల్ స్పోర్ట్స్ కౌన్సిల్, ఆపరేషన్ సర్కిల్ తిరుపతి ఆధ్వర్యంలో ఏపీ ట్రాన్స్కో, జెన్కో, ఎపిఎస్పిడిసిఎల్, ఎపిసిపిడిసీఎల్, ఎపిఈడీసీఎల్ విద్యుత్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ హాకీ, బాస్కెట్ బాల్, షటిల్ పోటీలు 2023ను నిర్వహిస్తున్నారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 14 నుంచి 16వ తేది వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ రాష్ట్ర స్థాయి పోటీలను శనివారం ఎపిఎస్పీడీసీఎల్ సిఎండి కె. సంతోష రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడా స్ఫూర్తితో ఈ పోటీల్లో పాల్గొని నైపుణ్యాన్ని మరింతగా పెంపొందించుకోవాలన్నారు. తద్వారా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విద్యుత్ సంస్థల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగులకు క్రమశిక్షణ అలవడుతుందని, పరిపూర్ణ ఆరోగ్యం, ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించాలని కోరారు. అనంతరం డైరెక్టర్ ఎన్‌విఎస్ సుబ్బరాజు, నాన్ హోల్ టైం ఉమన్ డైరెక్టర్ పిబి శశికళలు మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 300 మంది విద్యుత్ ఉద్యోగులు ఈ పోటీలో పాల్గొంటున్నారని తెలిపారు. ఉద్యోగులు స్నేహపూరిత వాతావరణంలో క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఇటీవల జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించిన ఉద్యోగులను ఈ సందర్భంగా దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు వై లక్ష్మి నరసయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, రామచంద్రరావు, చంద్రశేఖర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార వడివేలు, ఎస్పిడిసిఎల్ తిరుపతి స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ ఎం. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు వాసురెడ్డి, పురుషోత్తం, లీలారామ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అమర్ బాబు, రెడ్డప్ప, దామోదర్, మునిచంద్ర, యుగంధర్, శ్రీనివాసమూర్తి, శ్రీనివాసులు, గంగాధర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, రాష్ట్ర నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

చందన అలంకరణతో ముత్యాలమ్మ

బంగారుపాళ్యం, అక్టోబర్ 14 ప్రభాతవార్త: దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం ముత్యా లమ్మ చందన అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చింది. బంగారుపాళ్యం గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలను మాజీ జమీందారు సుబ్బరామరాజ, ఆలయ చైర్మన్ ఎంబి కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో చేపట్టారు. శనివారం చందన అలంకరణకు ఉభయదారు లుగా శాంతినగర్‌కు చెందిన దామోదరం వ్యవహరించారు. మూల విరాట్ అమ్మవారిని చందన అలంకరణతో ఆలయ అర్చకులు మురళీ గురుకుల్ అలంకరించారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ముత్యాలమ్మ చందన అలంకణదారిణిగా భక్తులకు దర్శనమిచ్చింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకొన్నారు.

అందరికీ మంచి జరగాలి : ఉపముఖ్యమంత్రి

తిరుమల,అక్టోబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి: పెరటాసిమాసం చివరిశనివారం ఏడు కొండల స్వామిని దర్శించుకోవడం ఆనంద ంగా ఉందని ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. దేవుని ఆశీస్సు లతో ప్రజలు సంతోషంగా వుండాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచ ం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

చంద్రబాబు హెల్త్ బులిటెన్ విడుదల చేయాలని ధర్నా

పాలసముద్రం, అక్టోబర్ 14 ప్రభాతవార్త: రాజమండ్రి సెంట్రల్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో వున్న మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత ఆరోగ్యం స్థితిగతులపై సత్వరం హెల్త్ బులిటెన్ విడుదల చేయాలని రాష్ట్ర తెలుగుదేశం ప్రభావశీలుర గుర్తింపు కార్యక్రమ కమిటీ సభ్యుడు భీమినేని చిట్టిబాబు డిమాండ్ చేశారు. పాలసముద్రం మండలం కృష్ణజిమ్మాపురం పంచాయతీ బలిజకండ్రిగ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శనివారం భీమినేని చిట్టిబాబు, మండల దేశం అధ్యక్షుడు రాజేంద్రన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి భీమినేని చిట్టిబాబు మాట్లాడుతూ తమ పార్టీ అధినేతను అక్రమంగా అరెస్టు చేసి జైలులో అనారోగ్యంగా వున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స అందించకుండా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం కోశాధికారి వాసునాయుడు, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరుళ్‌నాథన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబశివన్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనురాజు, నాయకులు తంగరాజు, కంఠం ప్రతాప్, అన్సర్, రవినాయుడు, విజయ్‌కుమార్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని కోరుతూ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చంద్రబాబు ఆరోగ్యంకోసం...ప్రత్యంగిరా ఆలయంలో హోమం

తిరుపతి,అక్టోబర్ 14ప్రభాతవార్త: టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై వైసిపి అరాచక ప్రభుత్వం అక్రమ తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపిందని, బాబు ఆరోగ్యం కోసం తిరుపతి టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, మునిశేఖర్‌రాయల్, వట్టికుంట చిన్నబాబు, దంపూరి భాస్కర్ యాదవ్, శ్రీహరినాయుడు,ఊట్లసురేంద్రనాయుడు, శ్రీధర్‌వర్మ తదితరులు చంద్రగిరిలోని ఉగ్రప్రత్యంగిరా కాళీపీఠంలో అమ్మవారికి తై అమావాస్య సందర్భంగా శనివారం ప్రత్యేక హోమం జరిపించారు. అక్రమ కేసులనుండి విముక్తి లభించాలని, చంద్రబాబు ఆయురారోగ్యాలతో బయటకు రావాలని ప్రార్థించారు.

మీ నిర్ణయాలకు అండగా ఉంటాం

టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి టిటిడి నిధులతో తిరుపతి అభివృద్ధి కాంక్షిస్తూ తీసుకున్న నిర్ణయాలకు టిటిడి ఉద్యోగుల సంఘీభావం

ప్రభాతవార్త-తిరుపతి

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలు

అక్టోబర్ 16 నుండి 24 వరకు వాహన సేవలు -ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి

చంద్రగిరి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామదేవతగా సత్యప్రమాణాలకు నెలవైకొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలు అక్టోబర్ 16 నుండి ప్రారంభమవుతాయని ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ సి.ఆర్.తిమ్మారెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 16 నుండి 24 వరకు అమ్మవారి వాహన సేవలు జరుగుతాయని తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో నిర్వహించే వాహన సేవల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

శ్రీకళ్యాణ వెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

-యాగశాలలో ఆగమోక్తంగా సాగిన వైదిక క్రతువులు-హాజరైన ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతిరూరల్, అక్టోబర్14 ప్రభాతవార్త: తుమ్మలగుంట శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం వైభవంగా అంకురార్పణ చేసారు. ఉదయం స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యకట్ల కైంకర్యాలను నిర్వహించి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. అనంతరం స్వామి ఉత్సవర్లను అలంకార మండపానికి తీసుకొచ్చి, ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు పుణ్యాహ వచనం, మృత్సం గ్రహణం, సేనాధిపతి ఉత్సవం, యాగశాలలో అంకురార్పణ క్రతువులో నవధాన్యాలను నవపాలికల్లో నింపి, సకల దేవతను స్వామి ఉత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం స్వామి స్వామివారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ చేసేందుకై విశ్వక్సేనులను మాఢవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, ఆలయ ఈవో సుబ్రమణ్యంరెడ్డి, కంకణ భట్టాచార్యులు, వేద పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మజీ శర్మ, పలువురు అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణం కమనీయం...శ్రీ శ్రీనివాసుని కళ్యాణం వైభోగం

వరదయ్యపాలెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త : వరదయ్యపాలెంలో వెలసిన శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరాలయంలో వేడుకగా కల్యాణోత్సవం కమనీయంగా శనివారం నిర్వహించారు. నాలుగో శనివారం సందర్భంగా ఆలయం భక్త జనసందోహంతో కిక్కిరిసింది. ఆలయ ధర్మకర్త వేలాసుందరం ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉభయకర్తలు ఎంపిపి పద్మప్రియ దామోదర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నవవధువరులైన శ్రీ దేవి భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని వేదపండితులు మధుసూదన శర్మ మోహనాచార్యులు నిరంజనచార్యుల వేద మంత్రాలు మంగళవాయిద్యాల నడుమ కనులపండువగా నిర్వహించారు. ఆలయంలో భక్తులకు స్వామివారి ప్రసాదాలను పంపిణీ చేశారు. కల్యాణం అనంతరం స్వామి వారి అమ్మవార్ల కళ్యాణ పసుపుతాడు మంగళ సూత్రాలని మహిళలకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నా, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

తర్పణాలు సమర్పించటానికి తిప్పలు...స్నానాలకై నిరీక్షణ

శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమావాస్య సందర్భంగా పండగ దినాల్లో, మహాలయ అమావాస్య సందర్భంగా పితృదేవతలకు తర్పణాలు వదలటం ఆనవాయితి. ఈ మేరకు ఆ రోజుల్లో సన్నిధివీధిలోని స్వర్ణముఖి నది వడ్డున బ్రాహ్మణులకు దానాలు ఇవ్వటం, అలాగే తర్పణాలు వదలటానికి చర్యలు తీసుకుంటారు. ఈ సారి భద్రత పేరుతో కర్మక్రియల మండపంలోకి మార్చారు. చిన్న స్థలంలో నిర్వహణకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.ఇక తర్పణాలు వదలిన తరువాత స్నానాలు చేయటానికి ప్రజలు పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతంగా మారింది.శనివారం ఉదయం నుంచి స్థానికులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎక్కడ తర్పణాలు వదలాలో తెలియని స్థితి చోటు చేసుకుంది. దేవస్థానం ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసారు కానీ తర్పణాలు వదలిపెట్టె చోట ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మహాలయ అమావాస్య సందర్భంగా రద్దీ ఏర్పడింది. ఉదయం నుంచి తర్పణాలు వదలటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.గతంలో సన్నిధి వీధిలోని స్వర్ణముఖి తీరాన పూజలు జరిపి తర్పణాలు వదిలేవారు.కానీ ఈ సారి పోలీసులు భద్రత దృష్ట్యా వీధిలో తర్పణాల పూజలకు అనుమతించలేదు. సన్నిధివీధిలోని కర్మక్రియల మండపంలో అవకాశం కల్పించారు. ఇక తర్పణాలు వదలటానికి వచ్చిన వారు స్నానమాచరించ టానికి స్నాన ఘట్టాల వద్దకు వెళ్ళటానికి ఇబ్బంది పడ్డారు.వందలాది మంది తమ పితృదేవతలకు తర్పణాలు సమర్పించారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

భారత్ క్రీడాకారులు సత్తాకు సలామ్

తిరుపతి, అక్టోబర్ 14ప్రభాతవార్త: పాకిస్థాన్‌తో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో హోరాహోరీ పోరులో భారత్ క్రికెట్ ఆటగాళ్ళు గెలవడంతో తిరుపతిలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం సాయంత్రం నగరంలోని ఘంటసాల విగ్రహం వద్ద క్రికెట్ క్రీడాబిమానులు గుండాల గోపీనాథరెడ్డి, కుమార్‌రెడ్డి, అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, మురళి, జయంత్‌కుమార్, సాయి, వెంకటరమణ, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు.